JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | గురువారం 21-05-2026
Medchal - Malkajgiri | Thursday 21-05-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 354
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 354 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com



జ్ఞానానికి ప్రతీక అయిన సరస్వతి నది అంత్య పుష్కరాలు ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 1 వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ తీర్థక్షేత్రం కాళేశ్వరంలో ఘనంగా జరగనున్నాయి. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్ల, కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీలు ఈ మహోత్సవాలను ప్రారంభించనున్నారు. త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక వైభవం గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమంగా ప్రసిద్ధి చెందిన ఈ పవిత్ర స్థలం ఇప్పటికే ఆధ్యాత్మిక వైభవంతో నిండిపోయింది.

2 లో

# సరస్వతీ పుష్కరాలు నేడే తొలి స్నానం

- కాళేశ్వరంలో ఈ సారి ప్రత్యేకంగా.. మహా హారతి, సరస్వతీ మాతకు పూజలు
- అంత్య పుష్కరాలకు రూ. 30 కోట్ల నిధులు

జయభేరి, కాళేశ్వరం :

సరస్వతి అంత్య పుష్కరాలకు సర్వం సిద్ధమైంది. కాళేశ్వరం త్రివేణ సంగమ తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. నేడే (గురువారం) ఉదయం 5.43 నిమిషాలకు కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ తొలి స్నానం ఆచరించిన అనంతరం అంత్య పుష్కరాలు ఆరంభమవుతాయి.. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలిరోజు పుష్కర స్నానం ఆచరిస్తారు.. 12 రోజుల పాటు జరిగే అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జూన్ 1వ తేదీతో పుష్కరాలు ముగియనున్నాయి. సరస్వతీ నది అంత్య పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో గురువారం ప్రారంభమై వచ్చే నెల ఒకటిన ముగియనున్నాయి. 2025 మేలో జరిగిన తొలి సరస్వతి పుష్కరాలకు 35 లక్షల మంది భక్తులు రాగా ఇప్పుడు 40 లక్షల మంది హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి గురువారం పుషరాలను ప్రారంభించక సీఎం, గవర్నర్ పవిత్ర స్నానం ఆచరిస్తారని అధికారులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం 3,360 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపజేస్తూ పురుషులకు 50 అదనపు చార్జీ నిర్ణయించారు. కాళేశ్వరంలో 4.38 ఎకరాల్లో తాత్కాలిక బస్ స్టేషన్, 250 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో 10 వైద్యశిబిరాలు, 10 పడకలతో రెండు మెడికల్ క్యాంపులు, 30 మంది డాక్టర్లు..420 మంది వైద్యసిబ్బంది కేటాయించారు. జూన్ 1 వరకు కొనసాగనున్న పుష్కరాలు సరస్వతీ నది అంత్య పుష్కర మహోత్సవాలకు కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రం సిద్ధమవుతున్నది. రూ. 23 కోట్లతో వివిధ పనులు ప్రారంభించింది. ఆది ముక్తీశ్వర స్వామి ఆలయ క్రాస్ రోడ్డు నుంచి సరస్వతీ ఘాట్ వరకు బీటీ రోడ్డు, మ్యూజియం, కన్నెపల్లి నుంచి మెయిన్ ఘాట్ వరకు పాత నక్ష రోడ్డు, నాగదేవత ఆలయం, వీఐపీ ఘాట్ నుంచి మెయిన్ ఘాట్ వరకు తాత్కాలిక రోడ్డు, జ్ఞాన సరస్వతీ ఘాట్ వద్ద బాహుబలి సెట్, ఫ్లాట్‌ఫాం, విద్యుత్, ఆలయ ప్రాకారం, మరుగుదొడ్లు, ప్రసాద కౌంటర్ పనులు కొనసాగుతున్నాయి.

# రూపాయి చాక్లెట్ తెచ్చిన అదృష్టం

- 'మెలోడీ' గిఫ్ట్.. దలాల్ స్ట్రీట్‌ను షేక్

జయభేరి, న్యూఢిల్లీ :




సోషల్ మీడియాలో వచ్చే ఒక చిన్న మీమ్ లేదా వీడియో.. స్టాక్ మార్కెట్లను ఏ స్థాయిలో శాసించగలదో చూపించే విచిత్రమైన సంఘటన దలాల్ స్ట్రీట్‌లో చోటుచేసుకుంది. అంతర్జాతీయంగా ఇరాన్ వివాదంతో మార్కెట్లు కుప్పకూలుతున్నా.. ఒకే ఒక్క రూపాయి చాక్లెట్ పుణ్యమా అని ఒక నష్టాల్లో ఉన్న కంపెనీ షేర్లు ఏకంగా 5 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. ఇదంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిల మధ్య జరిగిన ఒక సరదా సంభాషణ మరియు ఇన్వెస్టర్ల తొందరపాటు వల్ల జరిగింది. వైరల్ వీడియో తెచ్చిన 'మెలోడీ' ట్రెండ్! ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, భారత ప్రధాని నరేంద్ర మోదీల మధ్య రోమ్‌లో జరిగిన అధికారిక భేటీపై సోషల్ మీడియా ఊహించిన విధంగానే స్పందించింది. వీరిద్దరి పేర్లను కలిపి నెటిజన్లు 'మెలోడి' పేరుతో మీమ్స్ ట్రెండ్ చేశారు. ఈ సరదాను అంతే సరదాగా స్వీకరించిన ప్రధాని మోదీ.. మెలోనికి పార్లే ప్రొడక్ట్స్ తయారుచేసే చాక్లెట్ కార్మెల్ క్యాండీ "మెలోడి" టోఫీ ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. మే 20, 2026 మధ్యాహ్నం 2:19 గంటలకు ఇన్స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ రీల్ వీడియోలో, మెలోని నవ్వుతూ

...మిగతాది 2 లో



# రాజీ పడొద్దు

ఫ్యూచర్ సిటీలో మౌలిక వసతులు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్ మహానగరానికే పరిమితం కాకుండా జిల్లాలకు కూడా విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ అవతలి ప్రాంతంలో కూడా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసేలా ప్రత్యేకంగా GCCPolicy రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జీసీసీలు, డేటా సెంటర్లు ఏర్పాటు చేసేలా ఆయా సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. ఐటీ, పరిశ్రమల శాఖ సంబంధిత అంశాలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఎంసీఆర్ హెచ్ఆర్‌డీలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఐటీ, ఇతర ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "బియాండ్ క్యూర్" (కోర్ అర్బన్ రీజియన్ అవతలి) ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐటీ, డేటా సెంటర్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఐటీ విస్తరణ పెద్దగా లేని చోట్ల కూడా డేటా సెంటర్ల ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ లో ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో పాటు పర్యావరణహిత నెట్ జీరో

...మిగతాది 2 లో



# కేంద్రమంత్రి నిర్మలతో ఉప ముఖ్యమంత్రి భట్టి భేటి

జయభేరి, న్యూఢిల్లీ :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు బుధవారం సమావేశమయ్యారు. తెలంగాణ అభివృద్ధి, విద్యా రంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సహాయం కోరారు. ఎస్ఏఎస్సీఐ(SASCI) కింద రూ.5,000 కోట్ల ప్రత్యేక సహాయం – విద్యా రంగ పెట్టుబడులకు ఎఫ్ఆర్ఈఎం మినహాయింపు కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా "స్కీం ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ (SASCI)" కింద తెలంగాణ రాష్ట్రానికి అదనంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా రాష్ట్రాలకు 50 ఏళ్ల వడ్డీ లేని రుణాల రూపంలో అందిస్తున్న సహకారానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణకు ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమని వివరించారు. ఉప ముఖ్యమంత్రి వెంట ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ డిపార్ట్మెంట్ సెక్రటరీ డా. గౌరవ ఉప్పల్ ఉన్నారు.

# 100 శాతం అక్షరాస్యతే మన లక్ష్యం




2 లో

- డీఈవోలు, ఏపీసీలతో లోకేష్ సుదీర్ఘ సమీక్షా సమావేశం
- ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు మన సొంత బిడ్డల్లా భావించి నిర్ణయాలు తీసుకోవాలి
- వాస్తవాన్ని అంగీకరిస్తేనే మన ప్రయాణం సరైన దిశగా సాగుతుంది

జయభేరి, విజయవాడ, మే 20 :

దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ ఉండాలన్నది నా ధ్యేయం. అందుకు అనుగుణంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దేందుకు కృతనిశ్చయంతో ఉన్నాను. అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులపై అధ్యయనానికి ఉపాధ్యాయులను విదేశాలకు పంపుతున్నాం. అక్కడ వారు తెలుసుకున్న మంచి బోధనాపద్ధతులను రాష్ట్రంలో అమలు చేస్తాం" అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.అమరావతి సచివాలయంలో రాష్ట్రవ్యాప్తంగా డీఈవోలు, ఏపీసీలతో(అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్స్) మంత్రి సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, క్వాలిటీ మెరుగుపర్చకపోతే నష్టపోయేది పిల్లలే అన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ ఓపెన్ మార్కెట్ తో పోటీపడాలన్నారు. ఇందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వరల్డ్ క్లాస్ బెస్ట్ మోడల్ ఆఫ్ పబ్లిక్ స్కూల్ ఎడ్యుకేషన్ తన లక్ష్యమని, ఇందుకోసం అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.



2 లో

# మీ స్పందనే.. ఓ ప్రాణం..!

- వెంటిలేటర్‌పై కేశవపట్నం వాసి శ్రీనివాస్
- రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు
- హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స
- పరిస్థితి విషమం.. రోజుకు లక్షల్లో ఖర్చు
- దాతల సాయం కోసం పేద కుటుంబం ఎదురుచూపు

జయభేరి, శంకరపట్నం, మే 20 :

నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి కుటుంబాన్ని పోషించుకుం టున్న ఓ యువకుడిపై విధి కన్నెర్రజేసింది. రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. చికిత్స ఖర్చులు లక్షల్లో పెరుగుతుండ గా, ఆ కుటుంబం చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సహా యం కోసం వేడుకుంటోంది.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

■ రూ. 8.36 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 8.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు స్థానిక ప్రజల దశాబ్దాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గాన్ని కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, వర్షపు నీటి నిల్వలు, చెరువుల పరిరక్షణ, కాలనీల మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా వెంకట్ రెడ్డి నగర్‌లో రవీందర్ నగర్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం, ఇందిరానగర్‌లో చిన్న చెరువు సమీపంలో భారీ బాక్స్ డ్రైన్ నిర్మాణం, నేతాజీ నగర్ స్టాం వాటర్ డ్రైన్ పాత రామంతాపూర్ ప్రాంతంలో ఎస్‌డబ్ల్యూ డ్రైన్ల పునర్నిర్మాణం, వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం వంటి ప్రధాన పనులు చేపట్టనున్నారు. అలాగే భవాని నగర్‌లో షెడ్ నిర్మాణం, పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులు, అంబేద్కర్ సేవా సంఘంలో స్టోర్ రూమ్ నిర్మాణం, రాయజేంద్ర నగర్ శ్మశాన వాటిక ప్రహరీ గోడ మరమ్మతులు మరియు పెయింటింగ్, ఇందిరానగర్ ఈద్గా వద్ద వెయిటింగ్ హాల్ మరియు స్టోర్ రూమ్ నిర్మాణం వంటి సామాజిక మౌలిక వసతుల పనులు కూడా చేపట్టనున్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్య తనిస్తూ మధురా నగర్ నుండి వివేక్ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, సాయి రామ్ కాన్వెంట్ స్కూల్ నుండి యాదయ్య హోటల్ వరకు సీసీ రోడ్డు, రామ్ రెడ్డి నగర్‌లో పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, సాయి కృష్ణ కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణానికి రూ. 1.99 కోట్లు, ఇందిరానగర్ చిన్న చెరువు సమీపంలోని బాక్స్ డ్రైన్‌కు రూ. 98 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నాం. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు సహకారం అందించాలని కోరుతూ...

■ మాజీ కార్పొరేటర్ తో కలసి నూతనంగా ఏర్పడిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తొలిసారిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసిన సందర్భంగా...!

**జయభేరి, హయత్ నగర్ :**

ఉమ్మడి హయత్ నగర్ డివిజన్‌లోని కమలానగర్ కాలనీలో నూతనంగా ఏర్పడిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న పలు ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనుల కొరకు వినతి పత్రం అందించడం జరిగింది. అలాగే, అభివృద్ధి పనులకు సహకారం అందించాలని కోరుతూ నూతన సంఘం కార్యకలాపాలు, కాలనీ అభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తమ వంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, సభ్యులు TV రావు, శ్రీనివాస్, గాండ్ల సందీప్, కుశల్ కుమార్, పుష్పాంజలి, జగదీశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ ధరలు




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 74 కింటాళ్ల ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాల్ కు రూ. 2369 ధర పలికింది. అలాగే అతి తక్కువగా 1969 ధర పలికింది. 9 క్వింటాళ్ల హంస ధాన్యాన్ని రైతుల విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 1769 ధర పలికింది. అతి తక్కువగా కూడా అంతే పలికింది. 13 క్వింటాళ్ల అముదాలను రైతులకు విక్రయానికి తీసుకువచ్చారు. వీటికి క్వింటాల్ కు అత్యధికంగా రూ. 6150 ధర పలికింది. అతి తక్కువగా కూడా అంతే ధర పలికింది. 72 క్వింటాళ్ల ఉల్లిని రైతులు విక్రయానికి తీసుకోవచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాల్ కు రూ.1500 పలికింది. అతి తక్కువగా రూ. 760 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# కొత్తకోటలో కొలువుదీరిన కోఆప్షన్ సభ్యులు

హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం కోఆప్షన్ సభ్యులు కొలువుదీరారు. మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులుగా నియమింపబడ్డ బాలయ్య గారి కొండారెడ్డి, నస్రిన్ బేగం, హఫీజ్, లలితమ్మలను దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

■ దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అధికారులకు సూచించారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం కోఆప్షన్ల ఎన్నిక కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులైన కోరే పవన్ కుమార్, ఆగిరి లావణ్య, ఎండి అఫ్రోజ్ పాషా, ఎండి తన్వీర్ సుల్తానాలకు ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యే డ్రైనేజీ, నీటి సరఫరా, సిసి రోడ్లు తదితర అంశాలపై చర్చించారు. మున్సిపాలిటీకి ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన 20 కోట్ల నిధులకు సంబంధించి జరుగుతున్న పనుల గురించి కూడా అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


MEE SURAKSHA (FOR OWNERS)
ENROLL & VERIFY YOUR DOMESTIC HELPERS
SCAN ANY BELOW "QR CODE" TO ENTER DETAILS
UPPAL ZONE
https://forms.gle/qWvzLpfkySLcEbz57
An initiative of
MALKAJGIRI POLICE COMMISSIONERATE


# "మీ సురక్ష" అమలు

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు తెలియజేయునది ఏమనగా.. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తెలంగాణ పోలీస్ శాఖ "మీ సురక్ష" కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కాలనీలు, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, నివాస ప్రాంతాల్లో నివసించే వ్యక్తుల వివరాలను సేకరించి భద్రతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రజలు తమ ఇళ్లలో లేదా పరిసరాల్లో పనిచేసే సేవకులు, డ్రైవర్లు, టెక్నీషియన్లు, కార్మికులు, వాచ్‌మన్‌లు, గుర్ఖాలు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, హౌస్‌కీపింగ్ సిబ్బంది, గృహ సహాయకులు, డెలివరీ సిబ్బంది, అద్దెదారులు, తాత్కాలిక నివాసితుల వివరాలను క్రింద ఇవ్వబడిన స్కానర్ / QR కోడ్ ద్వారా తమ మొబైల్ ఫోన్‌లతో స్కాన్ చేసి వివరాలను నమోదు చేయగలరని కోరుతున్నాము. ఈ ప్రక్రియ పూర్తిగా ప్రజల రక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందన కోసం చేపడుతున్న భద్రతా చర్య. ప్రజలు తెలంగాణ పోలీస్ శాఖకు సహకరించి తమ ప్రాంతాలను మరింత సురక్షితంగా ఉంచాలని మనవి చేస్తున్నాము.

# గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఆనదశ్రమంలో (భారత మత సోషల్ సర్వీస్ ద్వారఖ నగర్) తేదీ 18.05.2026 సాయంత్రం సుమారు 5:00 గంటల సమయంలో అనారోగ్యంతో మైసమ్మ అనే మహిళా వయస్సు సుమారు 75 సంవత్సరాల చనిపోయినది ఇట్టి మహిళను 2025 సంవత్సరంలో మేడిపల్లి ప్రాంతంలో తిరుగుతుంటే స్థానికులు అనాధ ఆశ్రమలో చేర్పుంచడం జరిగింది కావున అట్టి మహిళాకు సంబంధంచినటువంటి బంధువులు ఎవరైన ఉంటే మేడిపల్లి పీస్ వారిని సంప్రదించగలరు. మృతురాలు సుమారు 5.5 అడుగుల ఎత్తు, బ్లూ కలర్ చీర, తెల్లటి తల వెంట్రుకలు ఉన్నాయ్ ప్రాథమికంగా అనారోగ్యంతో చనిపోయినట్టుగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. మృతురాలు వివరాలు తెలిసిన వారు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి.

# ఏసీబీకి దొరికిన మహిళా ఎస్సై



**జయభేరి, సికింద్రాబాద్ :**

బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటూ ఓ మహిళ ఎస్సై ఏసీబీ అధికారులకు పట్టుబడింది.. ఓ బాధితుడిని కేసు విషయంలో లంచం ఇస్తేనే, స్టేషన్లో ఉన్నతాధికారులకు కూడా నచ్చ చెబుతానంటూ, డబ్బులు డిమాండ్ చేసింది.. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు మహిళా ఎస్సై నందితను డైరెక్ట్ గా పట్టుకున్నారు.. సీఐ తో పాటు మరికొంత సిబ్బంది సిబ్బందిని ఏసీబీ అధికారులు విచారించారు. వారి ప్రమేయం లేదని తెలియడంతో నందిత క్యాబిన్ తో పాటు ఇతర పత్రాలను తనిఖీ చేస్తున్నారు.

# ప్రజా పాలనలో.. ప్రజలకు అభివృద్ధి ఫలాలు

■ ఉప్పల్ భగాయత్‌లో రూ.10 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

■ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్ల పనులకు మోక్షం

■ HMDA నిధులతో అభివృద్ధి పథంలో భగాయత్



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ HMDA భగాయత్‌లో రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించారు. రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఎంతో కాలంగా భగాయత్ వాసులు రోడ్ల కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాకాలం వస్తే బురదమయం, ఎండాకాలం వస్తే దుమ్ము. మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నాం. HMDA ద్వారా రూ.10 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించాం. నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని కాంట్రాక్టర్లకు, అధికారులకు స్పష్టం చేశాం" అని అన్నారు.

**రాబోయే అభివృద్ధి పనులు..**

మల్టీ లెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం యువత కోసం అతి త్వరలో.. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కాలనీ వాసుల శుభకార్యాల కోసం.. పార్కులు, డ్రైనేజీ, వీధి దీపాలు దశలవారీగా పూర్తి. "ఇక్కడ ఉన్న ప్రతి సమస్యను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి భగాయత్‌ను అభివృద్ధి చేస్తాం. ఉప్పల్ భగాయత్‌ను ఉప్పల్ నియోజకవర్గంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని రజిత గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగ సంతోష్, నిధానకవి సుధాకర్, పూజల ప్రభాకర్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, బల్ రెడ్డి, అల్వాల భాస్కర్, డిన్నె భీమ్ సేన్, పస్తాం శ్రీరాములు, ఈగ నవీన్ మల్లెపెల్లి చంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్డీపీ కి లైన్ క్లియర్

■ ఎంఎంసీ నుండి నిధులు మంజూరు

■ ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి, డీసీసీ ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపిన మాజీ మేయర్ అజయ్ యాదవ్, తుంగతుర్తి రవి



**జయభేరి, మేడిపల్లి :**

గత కొన్ని సంవత్సారాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్ఎన్డీపీ పనులకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. బోడుప్పల్ మాజీ మేయర్ చొరవతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం చేయించి నిధులను మంజూరు చేయాడంతో పనులు ప్రారంభం కానున్నాయి. బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డిని బోడుప్పల్ మాజీ మేయర్ బృందం కలిసింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ గవర్నమెంట్ లో 110 కోట్లరూపాయలతో పనులు ప్రారంభం అంటూ హడావుడి చేశారే కానీ పనులకు అతిగతి లేకుండా పోయింది. దీంతో పనులు ఎక్కడికక్కడ అగిపోయాయి. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అజయ్ యాదవ్ పట్టుపట్టి మరీ ఈ నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు వర్ష కాలంలో వరద బాధలు తీర్చేందుకు గాను ఎస్ఎన్డీపీ నిధులు మంజూరు చేయాడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ మంత్రి శ్రీధర్ బాబుకి, ఎంఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారి వినయ కృష్ణ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు శిక్షణ శిబిరం

■ హాజరుకానున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ నేతృత్వంలో దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఆర్ వి ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటలకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇన్చార్జులు సచిన్ సావంత్, ఆర్ జి పి ఆర్ ఎస్ నేషనల్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్లు సిద్దేశ్వర్ హాజరవుతున్నారు. కావున ఈ శిక్షణ శిబిరానికి దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన సర్పంచులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.



## చెరువుల పరిరక్షణకు సర్వే పూర్తి

**జయభేరి, తుర్కపల్లి, మే 20 :**

తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామం నుండి వెళ్తున్న కొండ పోచమ్మ కెనాల్ ద్వారా వచ్చే నీటిని కొండాపురం, తిరుమలపురం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లోని చెరువులను నింపడానికి శాశ్వత కాలువ ఏర్పాటు చేయుటకు బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వే పనులను కాంగ్రెస్ నాయకుడు దొనికేనా వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ నూకల శ్రీను, వార్డు సభ్యులు చాడ కరుణాకర్ రెడ్డి ,వంగ కరుణాకర్ రెడ్డి, కొండాపురం శివరాత్రి జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, పుర్మని సందీప్, సింగం శ్రీనివాస్, గోనె గణేష్, సింగం ప్రభాకర్ పాల్గొన్నారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన. ఆర్టిఐ కమిషనర్



**జయభేరి, తుర్కపల్లి, మే 20 :**

తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త బావి తండాకు చెందిన ధరావత్ బిచ్చు నాయక్ తండ్రి ధారావత్ భీక్య నాయక్ మరణించడంతో ఆయన పార్టీవ దేహానికి ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్ ,మాజీ సర్పంచులు బిచ్చు నాయక్, రామోజీ నాయక్ ,మాజీ ఉపసర్పంచ్ లు బొరెడ్డి ఉపేందర్ రెడ్డి, పత్తిపాటి రమణాకర్ రావు, మన్నే చంద్రమౌళి పాల్గొన్నారు.

## చిందు యక్షగాన కళాకారులకు బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, మే 20 :**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో చిందు యక్షగాన కళాకారులకు గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ తండ్రి జేరిపోతుల రాజయ్య జ్ఞాపకార్థం 50 కిలోల బియ్యాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో చిందు యక్షగాన కళాకారులు అంతరించిపోయే అవకాశం ఉందని వారికి తోచిన సహాయం గ్రామస్తులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల ఎల్లమ్మ, జేరుపోతుల మాతయ్య, చంద్రయ్య, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన మెడికల్ షాపుల బంద్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ లో మెడికల్ షాపుల బంద్ ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసింది. ది ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ జాతీయ సంస్థ పిలుపులో భాగంగా ది తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మరియు స్థానిక దేవరకొండ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ బంద్‌ను నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మెడికల్ షాపుల యజమానులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి నిరసన తెలియజేసినారు. అయితే అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు కూడా తమ నిరసనకు సహకరించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. అత్యవసరం పరిస్థితులలో మెడిసిన్ ( మందులు) అమ్మేందుకు గార్లపాటి జగతయ్య మెడికల్ హాల్ అందుబాటులో ఉంచినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గార్లపాటి జగతమ్య, అధ్యక్షలు గుంటోజు చంద్రశేఖర్ కార్యదర్శి బాల గణేష్, కోశాధికారి పొట్ట బత్తుల శేఖర్,తదితరుల కార్యవర్గ సభ్యులు,తదితర కెమిస్ట్ సోదరులు రియాజ్, శ్రవణ్, రియాంద్, నాగరాజు, మారం మల్లయ్య , కృష్ణ (అపోలో),(మెడిప్లస్) ప్రశాంత్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం

- డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు
- విజిలెన్స్ విభాగం లో సాంకేతికతను మరింతగా పెంచాలి
- మునిసిపల్ శాఖ, హైడ్రా తో సమన్వయం చేసుకొని ఫైర్ డిపార్ట్ మెంట్ కు సంబంధించిన కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి
- ఫ్లెక్సీలను నియంత్రించాల్సిందేనని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు



**జయభేరి, హైదరాబాద్ :**

దేశంలో నేరాలు, వాటి స్వరూపం మారుతున్న నేపథ్యంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు, ఆధునిక అవసరాలకు అనుగుణంగా పోలీసు వ్యవస్థలో మార్పులు అవసరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడమే కాకుండా అన్ని వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో శాంతి భద్రతలు, ఆధునిక అవసరాలకు తగిన విధంగా పోలీసు వ్యవస్థలో తీసుకురావలసిన మార్పుచేర్పులు, ప్రభుత్వ ఆలోచనలు.. వంటి కీలక అంశాలపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీనియర్ పోలీసు అధికారులు, అగ్నిమాపక, హైడ్రా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వచ్చే పదేళ్ల అవసరాలకు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో CS కె. రామకృష్ణా రావు, రాష్ట్ర భద్రతా సలహాదారు బి. శివధర్ రెడ్డి, DGP సీవీ ఆనంద్ తో పాటు అదనపు డీజీలు, పోలీసు కమిషనర్లు, ఐజీలతో పాటు ఉన్నతస్థాయి పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నేరాల స్వరూపం మారుతోందని, పెరుగుతున్న సైబర్ నేరాలను నియంత్రించడానికి తీసుకోవలసిన చర్యలపై అధ్యయనం చేసి నివేదిక అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లను ఆదేశించారు. సైబర్ క్రైమ్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి. సైబర్ క్రైమ్ విభాగంలో పనిచేయడం కోసం పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేకంగా సెలక్షన్ జరగాలి. అలాగే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్‌ను ప్రారంభించాలి" అని సూచించారు. "యంత్రాంగం నిరంతర నిఘా వ్యవస్థలా పనిచేయాలి. డ్రోన్ పోలీసింగ్ పెంచాలి. పోలీసింగ్‌లో నూతన సాంకేతికతను వినియోగించుకోవాలి. సీసీ కెమెరాల సంఖ్యను పెంచాలి. నైట్ పెట్రోలింగ్ వ్యవస్థను పెంచాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని సమర్థవంతంగా వినియోగించుకోవాలి" అని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన ఫోరెన్సిక్ సెంటర్స్, డేటా సెంటర్లను పెంచుకోవాలి. డిపార్ట్‌మెంట్‌లో ఎస్ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తర్వాత రెండేళ్ల పాటు ఇతర విభాగాల్లోనూ పనిచేసే విధంగా చూడాలని అన్నారు. డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డీఅడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. అన్ని విభాగాలు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. "విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ ప్రత్యేక దృష్టి పెట్టాలి. డేటా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్డ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి. అవసరమైతే విజిలెన్స్‌కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశంపైన అధ్యయనం చేయాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. "అగ్ని ప్రమాదాలు జరిగిన తర్వాత కాకుండా ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక విభాగం అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకు సంబంధించి మునిసిపల్, హైడ్రాతో సమన్వయం, తీసుకోవలసిన చర్యలపై అగ్నిమాపక విభాగం జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి" అని ఆదేశించారు.

"నాలాల నిర్వహణలో మెట్రో వాటర్ వర్క్స విభాగంతో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్, HYDRAA, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి" అని చెప్పారు. నగరంలో అడ్డగోలుగా వెలుస్తున్న ఫ్లెక్సీల విషయంలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఫ్లెక్సీలను నియంత్రించాల్సిందే. పోలీసు కమిషనర్, జీహెచ్ఎంసీ అధికారులు ఇలాంటి వాటిపట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఆహార కల్తీ నిరోధించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి. కల్తీ ఆహారం వల్ల క్యాన్సర్ కేసులు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కల్తీ ఆహారం సూత్రధారులపై ఉక్కుపాదం మోపాలి. కల్తీ నిరోధించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని చెప్పారు.

"శాంతి భద్రతల పరిరక్షణ పవిత్ర బాధ్యత. ప్రభుత్వ ఆలోచనను పంచుకోవాలన్నదే ఈ సమావేశ ఉద్దేశం. పోలీసు శాఖలో బాధ్యత పెరగాలి. ఈ వ్యవస్థలో అందరూ భాగస్వాములే. పరిధి దాటి వెళ్తామంటే అంగీకరించేది లేదు. అలాంటి అధికారులను ప్రభుత్వం ఒప్పుకోదు" అని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. "క్రైమ్ రివ్యూ మీటింగ్స్ తప్పనిసరిగా జరగాలి. ఎస్పీలు నిరంతరం జిల్లాల్లో పర్యటించాలి. ఐజీ స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. రౌడీ షీటర్లపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. గంజాయి రవాణాను నిరంతర నిఘా పెట్టాలి. శాంతి భద్రతల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదు. పెట్రోలింగ్‌ను బలోపేతం చేయాలి. విలేజ్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలి. కాలం చెల్లిన ఆయుధాలను తొలగించాలి" అని సూచించారు. "పోలీసుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలి. డిపార్ట్‌మెంట్‌లో ఇకనుంచి అన్ని వాహనాలు ఈవీకి మారాలి. డిపార్ట్‌మెంట్ బలోపేతం కావడానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తా. ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాం" అని తెలిపారు. "డిపార్ట్‌మెంట్‌లో అవినీతిని సహించం. మెరిట్ ప్రకారం పోస్టింగ్స్ ఇవ్వాలి. సమన్వయ లోపం వల్ల సమస్యలు రాకూడదు. పోలీసు అధికారుల మధ్య సమన్వయం పెరగాలి. రోడ్డు భద్రత, ట్రాఫిక్‌ను ఒక యూనిట్ కిందకు మార్చాలి. వీఐపీలు, సెలబ్రిటీల కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చే విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి సూచించారు.

# తెలంగాణలో తొలి సంస్కార శాల

- దోకూర్ పవన్ కుమార్ రెడ్డి వినూత్న కార్యక్రమం
- చిన్నారుల్లో భారతీయ సంస్కృతి,నైతిక విలువల పెంపుకు ప్రత్యేక శిక్షణ

**జయభేరి, దేవరకద్ర :**



తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా దేవరకద్రలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న "సంస్కార శాల" ప్రత్యేక శిక్షణ తరగతులు విశేష ప్రజా ఆదరణ పొందుతున్నాయి. చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, ఆధ్యాత్మికత మరియు క్రమశిక్షణ పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. శ్రీవత్స వైదిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డోకుర్ పవన్ కుమార్ రెడ్డి సహకారంతో దేవరకద్రలోని తపోవన్ పాఠశాలలో ఆరు రోజులపాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా ఈ తరహా కార్యక్రమాన్ని దేవరకద్రలో చేపట్టడంలో పవన్ కుమార్ రెడ్డి కీలక పాత్ర పోషించారని పలువురు అభినందిస్తున్నారు. 09నుండి 17 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు యోగా, ప్రాణాయామం, శారీరక వ్యాయామాలు, ధ్యానం, మనోవికాసం, భారతీయ సంస్కృతి మరియు నైతిక విలువలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొంటుండగా, తల్లిదండ్రుల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా కాశి, అయోధ్య వంటి ఆధ్యాత్మిక క్షేత్రాల నుంచి వచ్చిన విద్వాంసులు మాట్లాడుతూ.. నేటి సమాజంలో పిల్లలకు కేవలం విద్య మాత్రమే కాకుండా సంస్కారం కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. సంస్కార శాల ద్వారా చిన్నారుల్లో మంచి అలవాట్లు, క్రమశిక్షణ, దేశభక్తి, ఆధ్యాత్మిక భావనలు పెంపొందుతాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు భారతీయ సంస్కృతి పరిరక్షణ ఎంతో అవసరమనే ఉద్దేశంతో డోకుర్ పవన్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా సహకరిస్తున్నారని, నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి 70 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేవరకద్రలో ప్రారంభమైన ఈ సంస్కార శాల రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తుందని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చాలక్ వసంతం వెంకటేష్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, యజ్ఞ భూపాల్ రెడ్డి, కృష్ణంరాజు, దేవన్న సాగర్,నారాయణరెడ్డి, , అనిల్, శ్రీశైలం చారి, రాజు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దేవరకొండ ఆర్డీఓ పద్మప్రియ ఘన సన్మానం




**జయభేరి, దేవరకొండ :**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆర్డీవో గా విచ్చేసిన పి పద్మ ప్రియ మర్యాదపూర్వకంగా శాలువాతొ సత్కరించి, మెమెంటుఅందించి శుభాకాంక్షలు తెలిపారు. మీరు మా ప్రాంతానికి రావడం ఎంతో ఆనందకరమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతంమైనటువంటి ఈ ప్రాంతానికి సేవ చేయడం వెనుకబడిన వర్గాలను అభివృద్ధిలోకి తీసుకురావడం ఎంత అవసరమని ఈ ప్రాంతంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాలు ఎక్కువగా ఉన్నారని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ మెరుగైనటువంటి సేవలు చేయాలనికోరారు. మా సంఘం యొక్క మద్దతు సహాయ సహకారాలు సంపూర్ణంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, రెడ్డి కోటేశ్వరరావు, లౌడియ భాషనాయక్,గరిడి విజయభాస్కర్,బచ్చనబోయిన శివ, టి మల్లేష్,ఎండ్. ఖలీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చేతుల మీదుగా పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

- మండల వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) చేతుల మీదుగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు (జిలుగ) పంపిణీ చేస్తున్నట్లు మండలా వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ తెలిపారు. స్థానిక రైతు వేదిక వద్ద ఉదయం 9:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి రైతులు, అధికారులు, ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు నియామకం



**జయభేరి, తుర్కపల్లి, మే 20 :**

తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మూడవసారి ధనావత్ శంకర్ నాయక్ ను నియమించారు.ఈ సందర్భంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు.

# భగ భగ మండుతున్న ఎండలు

■ 19 జిల్లాల్లో 44 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

జయభేరి, హైదరాబాద్, మే 20



తెలంగాణ అగ్నిగుండంలా మారుతోంది. రాష్ట్రంలో ఎండల తీవ్రత ప్రమాదకర స్థాయికి చేరింది. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరిగి 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మంగళవారం వడదెబ్బ కారణంగా రాష్ట్రంలో నలుగురు మృతి చెందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏకంగా 19 జిల్లాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఎండ తీవ్రతకు నిదర్శనంగా నిలుస్తోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్‌లో అత్యధికంగా 45.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. నల్గొండ, నిర్మల్, సిద్దిపేట, మంచిర్యాల, పెద్దపల్లి, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో అనేకచోట్ల 45 డిగ్రీల మార్కును దాటింది. హన్మకొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి వంటి జిల్లాల్లో 4445 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. హైదరాబాద్ నగరంలోనూ ఎండ తీవ్రత 43 డిగ్రీలకు చేరింది.రానున్న రెండు రోజులు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్, జనగామ, భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 4547 డిగ్రీల మధ్య నమోదవుతాయని, ప్రజలు మధ్యాహ్నం వేళ ఇళ్లకే పరిమితం కావాలని సూచించింది. మరోవైపు నిజామాబాద్ జిల్లాలోని అన్ని మండలాల్లో మంగళవారం 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవడంతో అక్కడ కూడా రెడ్ అలర్ట్ జారీ చేశారు.

### ఎండవేడికి ప్రమాదాలు.. అకాల వర్షాలు

ఎండల తీవ్రతకు ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ఓ కారు ఇంజిన్‌లో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. మరోవైపు, కొన్ని ప్రాంతాల్లో అకాల వర్షాలు, గాలివాన బీభత్సం సృష్టించాయి. నిజామాబాద్ జిల్లా గాలివానకు భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్‌లో గాలి దుమారానికి ఇళ్లపై రేకులు ఎగిరిపడ్డాయి. అకాల వర్షం కురిసింది.

### వడదెబ్బతో నలుగురి మృతి

వడదెబ్బకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రైతు రాచర్ల రాజు (50), వికారాబాద్ జిల్లా కార్మికుడు సామెల్ (35), ఆదిలాబాద్ జిల్లా కనక లచ్చు (52), శాంతినగర్ బిరుదుల కిరణ్‌కుమార్ (45) వడదెబ్బ తగిలి మృతి చెందారు.



## యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు వినూత్న నిరసన

జయభేరి, యాదగిరిగుట్ట, మే20 :

యాదగిరిగుట్టపైన వర్తక సంఘాన్ని రద్దు చేసి దుకాణాలను టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టాలని కోరుతూ యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులు బుధవారం వినూత్నంగా కొండపైన భక్తులకు కొబ్బరికాయలు విక్రయిస్తూ నిరసన తెలిపారు. దేవదాయశాఖ,ఆలయ అధికారులు తక్షణమే స్పందించి వర్తక సంఘాన్ని రద్దు చేసి దుకాణాలను టెండర్ల ద్వారా కేటాయించి స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం, ఆలయ అధికారులు వర్తక సంఘానికి మద్దతుగా నిలిచారని ఆరోపించారు. వర్తక సంఘాన్ని రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. పోలీసులు పరిరక్షణ కమిటీ సభ్యులను అరెస్టు చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే యాదాద్రి పరిరక్షణ కమిటీ సభ్యులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాటబత్తిని ఆంజనేయులు, పల్లపు బాలయ్య, కల్వకొలను సతీశ్, కర్రె ప్రవీణ్, బుగ్గ ఆంజనేయులు, బండి వాసు, అనిల్, ఉప్పలయ్య, వెంకటేశ్, రాజు, నరసింహ, పెద్ద రాజు, గోపగాని ప్రసాద్, కర్రె శ్యాం తదితరులు పాల్గొన్నారు.



## నా పదవికి రాజీనామా చేస్తా..

■ గుండు నర్సింహా గౌడ్

జయభేరి, యాదగిరిగుట్ట, మే20 :

గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ అధికారమే లక్ష్యంగా పనిచేసిన మాకు ఎలాంటి సమాచారం లేకుండా నూతన కమిటీ నియామకాలు చేపడుతున్న తీరు బాధేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుండు నర్సింహా గౌడ్ ఆవేదన చెందారు. గౌరవం దక్కని కాంగ్రెస్ పార్టీలో ఉండటం సరైంది కాదని, త్వరలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు బుధవారం సామాజిక మాధ్యమాలలో వీడియోను విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి పదవిని కట్టబెట్టినా,సమావేశాలలో తనకు ఆహ్వానం అందడం లేదన్నారు. యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు. యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మండల అధ్యక్షులను మార్చే క్రమంలో తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. యాదగిరిగుట్ట పట్టణ కమిటీ మార్చే క్రమంలో కమిటీని ఆహ్వానించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. మున్సిపల్ పాలకవర్గాన్ని మాత్రమే ఆహ్వానించి, తమకు ఎందుకు చెప్పడం లేదో చెప్పాలన్నారు. కష్టపడ్డ కార్యకర్తకు విలువ లేదు,గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టి సీనియర్ పార్టీ నాయకులను విస్మరిస్తున్నారని విమర్శించారు. కొంతమంది పార్టీ నాయకులు కుటుంబపాలన తీరుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ తీరును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ పదవి నుంచి వైదొలగుతామని స్పష్టం చేశారు. వారం రోజుల్లో రాజీనామా పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడికి అందజేస్తామని తెలిపారు.

## మండలాధికారి కార్యాలయములో సమీక్షా

జయభేరి, దేవరకొండ :

రాజస్వ మండలాధికారి కార్యాలయము నందు సమీక్షా సమావేశము నిర్వహించడం జరిగింది ఇట్టి సమావేశములో రాజస్వ మండలాధికారి దేవరకొండ SIR మ్యాపింగ్, వాటి యొక్క నియమ నిభందనలు 18 సంవత్సరములు నిండిన వారు కొత్తగా ఓటు నమోదు చేసుకొనుట, ఓటర్ల సవరణ చేసుకొనుట Political Parties వారు వారి పార్టీ యొక్క BLA లను నియమించాలని సమీక్షా సమావేశము నందు తెలియపరిచినారు ఇట్టి కార్యక్రమము నందు అన్నీ రాజకీయ పార్టీ వారు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాలు అందజేత



జయభేరి, యాదగిరిగుట్ట, మే20 :

ఇటీవల పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చాటిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు బుధవారం యాదగిరిగుట్ట డిపోలో ప్రతిభా పురస్కారాలను ఆర్టీసీ ఆర్ఎం జానీ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ మురళి కృష్ణ, గ్యారేజ్ ఇంచార్జీ హనుమానాయక్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళనలు నిర్వహించాలి

జయభేరి, దేవరకొండ :



దేవరకొండలో శుక్రవారం నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆందోళనలు నిర్వహించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిరసనగా కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాలని ఆయన కోరారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన పడుతున్నారు అని ఆయన అన్నారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు.గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కేసీఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజిల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు.మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు. అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు.పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు.పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది అని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన 7గ్యారంటీలు,420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## నేను ఎలాంటి వాడ్నో... అందరికి తెలుసు

జయభేరి, హైదరాబాద్,మే 20 :



నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు. తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్‌సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

రెండు కుటుంబాలు కలిసి మాట్లాడుకోవాలి

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కేసు పూర్తిగా రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ అని ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాకేశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తమకు వచ్చిన కొన్ని వీడియోల ప్రకారం ఆ రెండు కుటుంబాల మధ్య ఎంత సాన్నిహిత్యం ఉందో అర్థమవుతుందని చెప్పారు.బాధిత అమ్మాయి తల్లి భగీరథ్‌కు ఎంతో ప్రేమగా గోరు ముద్దలు తినిపించిన దృశ్యాలు ఆ వీడియోల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే బాధిత అమ్మాయే స్వయంగా భగీరథ్‌ను కారులో తీసుకెళ్లినట్లు తెలిపారు. వారిద్దరూ చిన్నప్పటి నుంచి బావమరదళ్లలా కలిసి తిరిగారని, కలిసి పెరిగారని పేర్కొన్నారు.ఆ రెండు కుటుంబాలు కలిసి శ్రీశైలం, అరుణాచలం వంటి ప్రముఖ తీర్థయాత్రలకూ వెళ్లారని రాకేశ్ రెడ్డి వివరించారు. అంత బాగా ఉన్న సంబంధాలు ఎక్కడో తేడా కొట్టాయని, అందుకే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. రాజకీయ నాయకుల కుటుంబాలకు బండి భగీరథ్ అంశం ఒక గుణపాఠం లాంటిదని అభిప్రాయపడ్డారు. చివరకు ఈ కేసును ఆ రెండు కుటుంబాలు కలిసి కూర్చొని పరిష్కరించుకుంటాయని తాను భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## రసాయన శాస్త్రంలో కేత స్వరూపకు పీహెచ్.డీ.

జయభేరి, పటాన్ చెరు, మే 20 :

హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కేత స్వరూప డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'చాల్కోన్ కలిపిన పిరిడిన్‌పిరిమిడిన్, 1,2,4ఆక్సాడయాజోల్ కలిపిన ఇండోలిజైన్‌థయాడయాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, జీవ మూల్యాంకనం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరూప చేసిన డాక్టరల్ పరిశోధన, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో, ఆశాజనకమైన వైద్యపరమైన అనువర్తనాలు కలిగిన నూతన రసాయన సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు.

ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ స్వరూప ఔషధ పరంగా ముఖ్యమైన రసాయన నిర్మాణాలను ఏకీకృతం చేయడం ద్వారా జీవశాస్త్ర పరంగా ప్రాముఖ్యత కలిగిన రెండు శ్రేణుల సమ్మేళనాలను రూపొందించి, సంశ్లేషించినట్టు తెలిపారు.

సంశ్లేషించిన ఈ సమ్మేళనాలను ఎన్ఎంఆర్ స్పెక్ట్రోస్కోపీతో సహా ప్రామాణిక విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి నిర్మాణాత్మకంగా వర్గీకరించి, తదనంతరం వాటి జీవ క్రియాశీలతను మూల్యాంకనం చేశారన్నారు. అనేక సమ్మేళనాలు ప్రోత్సాహకరమైన ఫలితాలను కనబరిచాయని, భవిష్యత్తు ఔషధ అభివృద్ధికి వాటి సామర్థ్యాన్ని సూచిస్తున్నాయని వివరించారు.

ఈ అధ్యయనం ఔషధ రసాయన శాస్త్ర రంగానికి విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని, క్యాన్సర్ చికిత్స కోసం సమర్థవంతమైన చికిత్సా ఏజెంట్ల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందన్నారు. డాక్టర్ స్వరూప సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## యాదగిరిగుట్ట క్షేత్ర వేద పండితులు వేణు గోపాల చార్యులు హఠాన్మరణం



జయభేరి, యాదగిరిగుట్ట, మే 20 :

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో కృష్ణ యజుర్వేద పండితుడు వేణు గోపాలచార్యులు (57) బుధవారం హఠాన్మరణం చెందారు. విధుల్లో భాగంగా అనుబంధ ఆలయం పాతగుట్టకు వెళ్లి, మధ్యాహ్నం భోజనానికి యాదగిరిగుట్టలోని ఇంటికొచ్చారు. కాస్త నలతగా ఉందనగానే, భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈయన గతంలో ఆలయ ప్రధాన పూజారిగా కొనసాగిన శ్రీనివాసాచార్య కుమారుడు. ప్రస్తుత ప్రధాన పూజారి, స్థానాచార్య కాండూరి వెంకటాచార్యులకు మేన బావమరిది. ఆయన మృతికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆలయ ఈవో భవానీశంకర్, పూజారులు, వేద పండితులు, ఉద్యోగులు నివాళులర్పించారు.


## నివాసం కోల్పోయిన కార్యకర్తకు అర్థిక సహాయం



జయభేరి, నేరడు గొమ్ము :

నేరేడు గోమ్ము మండలం కొత్తపల్లి కృష్ణ తండ గ్రామానికి చెందిన BRS కార్యకర్త కేతావత్ హార్య నాయక్ నివాసం లేక చిన్న పూరి గుడిసెల్లో నివాసం ఉంటూ ఇబ్బంది పడుతున్న కార్యకర్త నూతన గృహ నిర్మాణనికి తమ వంతు సహాయంగా BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ (1.00.000) ఒక లక్ష రూపాయల అర్థిక సహాయాన్ని గ్రామ పెద్దల BRS నాయకులు సమక్షంలో అందజేశారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు మాజీ BRS మండల అధ్యక్షులు లోకాసని తిరుపతయ్య,కేతవత్ పుల్ సింగ్ నాయక్, శిరమునీ నరసింహ, ఇద్దయ్య గౌడ్, PACS డైరక్టర్ రమేష్,మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ శంకర్,మాజీ సర్పంచ్ భరత్, మద్ది గైర్యా శ్రీనివాస్,జగ్గయ్య నాయక్. పాండు. అనిల్,వార్డు సభ్యులు గోదా సిద్దయ్య, వనం విజయ్, బీమా నాయక్, బాలు నాయక్ రమేష్,తావుర్య నాయక్, చందు నాయక్, లక్పతి నాయక్, అమర్ సింగ్ నాయక్, శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక



దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో బీసీ దేవరకొండ నియోజకవర్గం ఉద్యోగుల సంఘం సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశంలో గరిడీ విజయభాస్కర్ ను ఏకగ్రీవంగా నియోజకవర్గ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గరుడ విజయభాస్కర్ నియామక పత్రం అందజేసినారు. ఆయన మాట్లాడుతూ.. బీసీ ఉద్యోగస్తులను అందరినీ ఐక్యం చేసి ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధనకై, హెల్త్ కార్డు, కారుణ్య నియామకాలు, ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగస్తుల బదిలీలు, ఉద్యోగస్తులకు సకాలంలో వేతనాలు అందించే విధంగా ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, పున్న బిక్షమయ్య, నటువ సుధాకర్, బచ్చనబోయిన శివ, టీ.మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పర్సనల్ లైఫ్‌లో ప్రాబ్లమ్స్..

ఫ్రెంచ్ రివియరాలోని తన గది బాల్కనీ నుండి దిగిన కొన్ని అందమైన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు మౌనీ రాయ్. ఈ ఫోటోలలో ఆమె మోనోక్రోమటిక్ (బ్లాక్ అండ్ వైట్) అవుట్‌ఫిట్‌లో, మోకాళ్ల వరకు ఉండే లాంగ్ బూట్లు మరియు ట్రెంచ్ కోట్ ధరించి అత్యంత స్టైలిష్‌గా కనిపించారు. ఈ పోస్ట్‌కు ఆమె "కేన్స్ అండ్ ఖోస్! బోంజోర్" అంటూ ఒక ఆసక్తికరమైన క్యాప్షన్‌ను కూడా జోడించారు. తన జీవితంలో ప్రస్తుతం నడుస్తున్న గందరగోళ పరిస్థితులను ఉద్దేశించే ఆమె ఈ విధంగా రాసుకొచ్చారని అభిమానులు భావిస్తున్నారు. ఆమె కేన్స్ వేదికపైకి రావడం ఇది మొదటిసారేమీ కాదు, గతంలో 2023 సంవత్సరంలోనే ఆమె ఇక్కడ గ్రాండ్ డెబ్యూ చేశారు. గ్లామర్ ప్రపంచంలో సెలెబ్రిటీల వ్యక్తిగత జీవితాలు ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటాయి. ఒకవైపు కెరీర్ పరంగా అంతర్జాతీయ వేదికలపై మెరుస్తూనే, మరోవైపు వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను వారు ఎలా అధిగమిస్తారనేది ఎల్లప్పుడూ ఆసక్తికరంగా ఉంటుంది. ప్రస్తుతం ప్రముఖ బాలీవుడ్, టెలివిజన్ నటి ఒకరు సరిగ్గా ఇటువంటి పరిస్థితుల మధ్యే వార్తల్లో నిలిచారు. ఇటీవల తన భర్తతో విడాకులు తీసుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఆమె, ప్రస్తుతం ఫ్రాన్స్ వేదికగా జరుగుతున్న ప్రతిష్టాత్మక కేన్స్ చలనచిత్రోత్సవాలలో సందడి చేస్తున్నారు. తన జీవితంలో ఎదురవుతున్న మానసిక అలజడుల మధ్యే కేన్స్ వేదికపై ఆమె షేర్ చేసిన తాజా ఫోటోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఇటీవలే మే 14వ తేదీన ఈ నటి ఆమె భర్త సూరజ్ నంబియార్ ఇద్దరూ కలిసి తమ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ తాము విడిపోతున్నట్లు అధికారికంగా ధృవీకరించారు. గత కొన్ని రోజులుగా వీరి బంధంపై మీడియాలో వస్తున్న రకరకాల పుకార్లకు చెక్ పెడుతూ వారు ఈ పోస్ట్ చేశారు.



## గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో డ్రాగన్

ఎన్టీఆర్ కథానాయకుడిగా 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రానికి 'డ్రాగన్' అనే పేరుని అధికారికంగా ఖరారు చేశారు. బుధవారం ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పవర్‌ఫుల్ ఫస్ట్‌గ్లింప్స్‌ను విడుదల చేశారు. 1967 నేపథ్యంలో చీకటి ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ గ్లింప్స్ అద్యంతం ఆసక్తికరంగా సాగింది. గోల్డెన్ ట్రయాంగిల్ అనే ప్రాంతంలో ఓపియం అక్రమ రవాణా నేపథ్యంలో కథ జరిగినట్లుగా చూపించారు. 'దేవుడు నాకొక వరం ఇచ్చాడు. ట్రిగ్గర్ నొక్కగానే మరిచిపోవడం. నిదురపోయినప్పుడు నా కల్లోకి నేను చంపినవాళ్ల ముఖాలు రావు. మిగిలివున్న శత్రువుల ముఖాలే కనబడతాయి. పొరపాటున కూడా నా కల్లోకి రావొద్దు' అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. డ్రాగన్ పాత్రలో ఎన్టీఆర్ దృఢమైన దేహంతో ఫిట్ అండ్ పవర్‌ఫుల్‌గా కనిపించారు. వచ్చే ఏడాది జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా 'డ్రాగన్' ప్రేక్షకుల ముందుకురానుంది. రుక్మిణి వసంత్, ఖుష్బూ సుందర్, అనిల్ కపూర్, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల, అశుతోష్ రానా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: భువన్‌గౌడ, సంగీతం: రవి బస్రూర్, నిర్మాణ సంస్థ: మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, టీ సిరీస్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, కల్యాణ్‌రామ్, కొసరాజు హరికృష్ణ, రచనదర్శకత్వం: ప్రశాంత్‌నీల్.

## రొటీన్ చెకప్ కోసం ఆస్పత్రికి వెళ్లిన అమితాబ్ బచ్చన్



బాలీవుడ్ సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ ఆస్పత్రిలో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలను ఖండించారు. రొటీన్‌గా జరిగే నెలవారీ చెకప్ కోసం అమితాబ్ ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిసింది. ఉదర సంబంధిత సమస్యల వల్ల అమితాబ్ మూడు రోజుల పాటు ఆస్పత్రిలో ఉన్నట్లు మంగళవారం వార్తలు వ్యాపించాయి. అయితే ఆ వార్తలను అధికార వర్గాలు ఖండించాయి. 83 ఏళ్ల అమితాబ్ రెగ్యులర్‌గా బ్లాగ్‌లో ఎప్పుడూ ఫ్యాన్స్ గురించి అప్‌డేట్ చేస్తుంటారు. కానీ ఆస్పత్రికి వెళ్లినట్లు వస్తున్న వార్తలపై మాత్రం ఆయన ఇంకా స్పందించలేదు. ముంబైలోని తన ఇంట్లో ప్రతి ఆదివారం అమితాబ్ తన అభిమానులను కలుసుకుంటారు. సండే దర్శన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన తన ఇంటి ముందు ఉన్న అభిమానులకు అభివాదం చేస్తారు. కానీ మంగళవారం రాత్రి మీడియాలో కొన్ని కథనాలు వ్యాపించాయి. నానావతి ఆస్పత్రిలో అమితాబ్ చేరినట్లు రిపోర్టులు వెలుబడ్డాయి. మూడు రోజుల పాటు ఆయన ఆ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే రెగ్యులర్ మెడికల్ చెకప్ కోసం బచ్చన్ ఆస్పత్రికి వెళ్లినట్లు ఓ సోర్స్ ద్వారా తెలిసింది. రొటీన్ హెల్త్ చెకప్ కోసం వెళ్లిన అమితాబ్ మళ్లీ ఇంటికి వచ్చేసినట్లు ఒకరు తెలిపారు. అమితాబ్ ప్రతి నెలకు ఒకసారి ఆస్పత్రికి వెళ్లుంటారని చెప్పారు.

## రమణి కళ్యాణం' మూవీ ట్రైలర్




ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి సమయంలో రమణి కళ్యాణం మంచి ఫీల్‌గుడ్ సినిమాలా కనిపిస్తోంది. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా, ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలను మరింత పెంచేసింది.

"కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది" అనే డైలాగ్‌తో మొదలయ్యే ట్రైలర్ మొదటి క్షణం నుంచే కథలోకి తీసుకెళ్లింది. సంజన RJ & సింగర్. తనకి చుపులేదు.. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమకథని చాలా ఎంటర్‌టైనింగ్ అలాగే ఎమోషనల్ గా చెప్పారు డైరెక్టర్ విజయ్ ఆదిరెడ్డి. ఈ కథని నేచురల్‌గా చూపించిన తీరు ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఎక్కడా బలవంతపు డ్రామా లేకుండా, చిన్న చిన్న ఎమోషనల్ మూమెంట్స్‌తో కథను నడిపించిన తీరు ఆకట్టుకుంటుంది. సూర్య వశిష్ఠ, దీప్తిక చంద్రన్ కెమిస్ట్రీ చాలా సహజంగా అనిపించింది. ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు, సంభాషణలు ట్రైలర్‌కు మంచి ఫీల్ తీసుకొచ్చాయి. ముఖ్యంగా సైలెంట్ ఎమోషన్స్ కూడా బాగా వర్కౌట్ అయ్యాయి. కోర్ట్ ఫేం రామ్ జగదీష్ రాసిన డైలాగ్స్ ట్రైలర్‌కు మరో బలం. కొన్ని మాటలు నేరుగా హార్ట్‌ను టచ్ చేసేలా ఉన్నాయి. టెక్నికల్‌గా కూడా ట్రైలర్ మంచి ఇంప్రెషన్ ఇచ్చింది. సాఫ్ట్ విజువల్స్‌తో కెమెరా వర్క్ బాగుంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎమోషనల్ సన్నివేశాలను మరింత ఎలివేట్ చేసింది. మొత్తం మీద ట్రైలర్ అంతా ఒక క్లీన్ ఫీల్‌గుడ్ మూవీని ప్రామిస్ చేస్తోంది విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్ ని నిర్మిస్తున్నారు. మే 22న విడుదల కానున్న రమణి కళ్యాణం ప్రస్తుతం ట్రైలర్‌తో ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి ఆసక్తిని పెంచుతోంది.



## అది మానసిక బలహీనతే..!

అనన్యా పాండే తన కెరీర్, ఆశయాల గురించి ఎంతో పరిణతితో కూడిన వ్యాఖ్యలు చేశారు. "నాకు చాలా పెద్ద ఆశయాలు ఉన్నాయి, కానీ మరొకరిని కిందకు లాగి నేను పైకి ఎదగాలని ఎప్పుడూ అనుకోను. నాకు ఖచ్చితమైన లక్ష్యాలు ఉన్నాయి. నేను జీవితంలో ఏం చేయాలనుకుంటున్నానో నాకు బాగా తెలుసు" అని ఆమె స్పష్టం చేశారు. అంతేకాకుండా, సినిమా పరిశ్రమలో సీనియర్ మహిళా నటీమణులు తమ తర్వాతి తరం కోసం ఎలా మార్గాన్ని సుగమం చేస్తారో కూడా ఆమె వివరించారు. అనన్యా పాండే వ్యక్తం చేసిన ఈ అభిప్రాయాలు కేవలం సినిమా రంగానికే కాదు, ప్రతి ఒక్కరి జీవితానికి వర్తిస్తాయని మానసిక నిపుణులు (సైకియాట్రిస్ట్) చెబుతున్నారు. పక్కవారిపై ఈర్ష్యతో కాకుండా, తనపై తనకు ఉన్న నమ్మకంతో ముందడుగు వేయడమే నిజమైన మానసిక పరిణతికి, సానుకూల ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. ఇటువంటి వ్యక్తులు ఎల్లప్పుడూ తమ లక్ష్యాలపైనే దృష్టి పెడతారు, అదే సమయంలో నైతిక విలువలకు, మానవ సంబంధాలకు మరియు న్యాయానికి పెద్దపీట వేస్తారు. ఆరోగ్యకరమైన ఆశయాలు అనేవి క్రమశిక్షణ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, ఇతరులను గౌరవిస్తూనే వ్యక్తిగతంగా ఎదిగే నైపుణ్యంతో ముడిపడి ఉంటాయి. అందుకే, ఇండస్ట్రీలో ఒక మహిళ మరొక మహిళకు అండగా నిలబడాలనే అనన్యా మాటలు ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటున్నాయి. బాలీవుడ్, కార్పొరేట్ ఆఫీసులు, లేదా సోషల్ మీడియా వంటి విపరీతమైన పోటీ ఉన్న ప్రదేశాలలో.. విజయం అనేది చాలా పరిమితంగా ఉంటుందని చాలామంది తప్పుగా భావిస్తుంటారు. ఒకరు మెరిసిపోవాలంటే మరొకరి వెలుగు తగ్గాలనే అభద్రతా భావంతో బతుకుతుంటారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**